PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 15-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :42 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# 16న తెలంగాణ క్యాబినెట్ భేటీ..

## బీసీ రిజర్వేషన్ల కోటాపై చర్చ..




# పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

**ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు**
**పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ**



హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు.

# జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

## మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక




హైదరాబాద్,అక్టోబర్14(ఆర్ఎన్ఎ): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు.ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.

# రిజర్వేషన్లు బీసీల హక్కు..

## దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదు: కోదండరాం



హైదరాబాద్: రిజర్వేషన్లు బీసీల హక్కు అని, దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. సమానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు.

## మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ తొలగింపు




హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ ఎన్. సుమంత్‌ను తొలగిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) ఉత్తర్వులు జారీ చేసింది. కాలుష్య నియంత్రణ బోర్డులో సుమంత్ ఒప్పంద ఉద్యోగిగా ఉన్నారు. పరిపాలన కారణాలతో సుమంత్‌ను తొలగిస్తున్నట్లు పీసీబీ వెల్లడించింది.

# తుమ్మల, పొన్నంలకు మానవత్వం ఉందా

**మాగంటి సునీతను అవమాన పరుస్తారా**
**మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్**



మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ..

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఓ మైలురాయి

## మోదీకి సుందర్ పిచాయ్ ఫోన్

విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. గూగుల్ మధ్య చారిత్రక ఒప్పందం జరిగింది. ఈసందర్భంగా టెక్ దిగ్గజం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్.. భారత ప్రధాని నరేంద్రమోదీ తో ఫోన్‌లో మాట్లాడారు. తమ కంపెనీ తొలి ఏఐ హబ్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ విషయాన్ని సుందర్ పిచాయ్ తన 'ఎక్స్' పోస్ట్‌లో వెల్లడించారు.




ప్రధాని మోదీతో సుందర్ పిచాయ్ (పాత చిత్రం)

# కారు అద్దాలు పగలగొట్టి రూ.20 లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు



సంగారెడ్డి: కారు అద్దాలు పగలగొట్టి అందులో ఉన్న రూ.20 లక్షల నగదును దుండగులు ఎత్తుకెళ్లారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో గంజాయి చాక్లెట్లు



# వీధి కుక్కల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 14 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

జనగామ పట్టణం వార్డు నం. 3లో, ఐడిఎఫ్‌సి బ్యాంక్ నుండి కోటి రత్న హాస్పిటల్ రోడ్ వరకు తిరుగుతున్న వీధి కుక్కల సమస్యపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఆర్. రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

జనగామ పట్టణంలోని వార్డు నం. 3లో నివసిస్తున్నాను. మా ప్రాంతంలో ఇటీవలి కాలంలో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఐడిఎఫ్‌సి బ్యాంక్ నుండి కోటి రత్న హాస్పిటల్ రోడ్ వరకు కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఈ కుక్కలు తరచుగా పాదచారులను, స్కూల్ పిల్లలను, రెండు చక్రాల వాహనదారులను వెంటాడడం వల్ల ప్రజల్లో భయం నెలకొంది. చిన్న పిల్లలు బయట ఆడటానికి, పెద్దవారు నడవడానికి కూడా భయపడుతున్నారు. రాత్రివేళల్లో కుక్కల నిరంతర మూర్ఛడం వల్ల ప్రజలకు నిద్రలేమి సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. అందువల్ల, మా ప్రాంత ప్రజల భద్రత మరియు ఆరోగ్యం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము.

**ప్రత్యేకంగా క్రింది చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము:**

వీధి కుక్కలను పట్టుకునే మరియు వంధ్యీకరణ (స్టెరిలైజేషన్) కార్యక్రమం నిర్వహించడం, దూకుడుగా ఉండే లేదా రోగగ్రస్తమైన కుక్కలను జంతు ఆశ్రయ కేంద్రాలకు తరలించడం, వ్యర్థాలను సమయానికి తొలగించి శుభ్రతను కాపాడడం ద్వారా కుక్కలను ఆకర్షించకుండా చూడడం, జంతు సంక్షేమ సంస్థలతో సమన్వయం చేసి మానవీయ రీతిలో చర్యలు తీసుకోవడం. ఈ సమస్యపై మీ దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము, తద్వారా మా ప్రాంతం



ప్రజలకు సురక్షితమైన మరియు ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది.

# పీఈటీ రఫత్ ను పరామర్శించిన కొమ్మూరి

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 14 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



మద్దూరు మండలం రేబర్తి ప్రభుత్వ పాఠశాలలో పీఇటి గా పనిచేస్తున్న రఫత్ ను జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి మంగళవారం పరామర్శించారు.

హృదయ సంబంధ చికిత్స తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ బందేల మహిపాల్ రెడ్డి రాగుల శ్రీనివాస్ రెడ్డి నీలం సన్నీ తదితరులు ఉన్నారు.

# విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి.

**– గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి**



గంభిరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని, ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని, ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ ,సిబ్బంది ఉన్నారు.

# బాలికలు సురక్షితంగా విద్యావంతులుగా ఎదగాలి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి**

బాలికలు సురక్షితంగా విద్యావంతులుగా మరియు స్వయం సమర్థులుగా ఎదగడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి.బి. పుష్పలత(ఎఫ్ ఎ సి ) అన్నారు.. మంగళవారం జిల్లా కేంద్రంలోని కుసుమరామయ్య జడ్పీహెచ్ఎస్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఇంటర్నేషనల్ డే ఆఫ్ ద గ్రిల్ ఫీల్డ్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి.బి. పుష్పలత(ఎఫ్ ఏ సి మాట్లాడుతూ ప్రతి బాలికా గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉందని తెలిపారు. చట్టాలపై ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ ఈ బహుమతులు జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ యొక్క ఏ ఈ జి ఎస్ కింద స్పాన్సర్ చేయబడి తీసుకోబడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఎస్ఐ వినీత రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మోతిలాల్, శ్రీ.ఎ.వేణు న్యాయవాది, శ్రీ.జి.ఆంజనేయులు న్యాయవాది





మరియు శ్రీ.సిహెచ్.భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్

**– విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి.**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి వివరాలని అడిగి తెలుసుకొని, ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా



కల్పించాలని అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని, ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ ,సిబ్బంది ఉన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆధ్వర్యంలో

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**



సిపిఆర్ అవగాహన వారోత్సవం భాగంగా ఈరోజు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విజయ రఘునందన్ రావు కళాశాల ప్రిన్సిపాల్ సిరిసిల్ల అధ్యక్షతన కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సిపిఆర్ పై డాక్టర్ రామకృష్ణ డాక్టర్ వేణు మాధవ్ శిక్షణ ఇవ్వడం జరిగింది. సి పి ఆర్ గుండె పోయినప్పుడు లేదా వ్యక్తి యొక్క శ్వాస ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర చికిత్స. సి పి ఆర్ చేసే విధానం వ్యక్తి స్థితిని పరిశీలించడం, సహాయం కోరడం, శ్వాసను పరిశీలించడం, శ్వాస అయిపోయినప్పుడు గుండపై నొక్కే విధానం- చాతి మధ్య భాగంలో రెండు చేతులతో బలంగా నొక్కడం నిమిషానికి 120 సార్లు, రెండు అంగుళాల వరకు చాతిని నొక్కడం తరువాత ఉపశ్వాస ప్రతి 30 సెకండ్లకు 2 సార్లు ఇవ్వడం, చాతి పైకి ఎగిరితే సరైన శ్వాస అందుతుందని అనుకోవాలని శిక్షణ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆశ నోడల్ పర్సన్స్, డెమో రాజకుమార్, సిహెచ్ఓ సత్యనారాయణ, శాంత ప్రణయ్, సాగర్ లు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 14 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



చేర్యాల పట్టణ ప్రాంతంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభమైనవి. తెలంగాణ ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన సెట్విన్ వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది .ఎమ్మెస్ ఆఫీస్ మూడు నెలల శిక్షణ టైం : 2:00 to 4:30 pm వరకు శిక్షణ తొ పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ విద్యార్థులకు అందించడం జరుగుతుంది. ఇది నిరుపేద విద్యార్థులకు ఏంతొ ఉపయోగపడే అవకాశం ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగంలోకి ఇది ఎంతగాను దోహదపడుతుంది. ఇటి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ప్రణీత తెలియ జేయడం జరిగింది.

# దావకానకు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా ఉంది

**– పర్యవేక్షణ లోపంతో పరిశు ద్యం**

**– సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో రోడ్డుపై పాకురుతో ఎక్కడ పడిపోతాము అని గర్భిణి స్త్రీలు భయాందోళన.**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ గంభీరావుపేట మండల్ రిపోర్టర్ బోయ లక్ష్మణ్**

గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు పర్యవేక్షణ లోపంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇస్తున్న కోట్ల రూపాయల నిధులు అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు లేక అభివృద్ధి కుంటుపడుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రహదారిలో రోడ్డుపైన నెల రోజులుగా నీరు చేరి కంపు కొడుతోంది. నీరు నిత్యం ప్రవహించడంతో రోడ్డుపై పాకురు ఏర్పడి, ఆసుపత్రికి వెళ్లే ప్రెగ్నెట్ మహిళలు వృద్ధులు, దావకానికి పోవాలంటే నానా వస్తువులు పడుతున్నారు. రోడ్డు పై నుంచి నీరు వెళ్తుండడంతో రైతులు వెళ్లే ప్రజలు, ప్రయాణికులు, అధికారులు సైతం నీటి అడుగు భాగంలో ఏమి ఉంటుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. రోజుల తరబడి నీరు నిలిచి ఉండడంతో దోమలకు ఆవాసంగా మారుతోంది.



దీంతో ఏం రోగాలు వస్తాయోనని చుట్టుపక్కల ఉన్న ప్రజలు వణికిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రోడ్డు పై నిలిచి ఉన్న నీటిని తొలగించేలా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది లు కోరుతున్నారు.

# కంటి పరీక్షల కోసం క్యూ లైన్‌లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నిరాడంబర జీవనం గడిపే ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఏళ్లు గడుస్తున్నా అదే ఒరవడి సాగిస్తున్నారు.

సైకిల్‌పై వెళ్లడం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం వంటివి ఆయన విషయంలో సర్వ సాధారణంగా కనిపిస్తాయి. ఈ క్రమంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రిలో కంటి పరీక్షల కోసం ఆయన వచ్చారు. అక్కడ అందరితో పాటే ఓపీ చీటీ తీసుకుని వైద్యుల గది ముందు క్యూలో వేచి ఉండి తన వంతు వచ్చాక కంటి పరీక్ష చేయించుకున్నారు. వార్డు మెంబర్ ఎంపీటీసీలే హంగూ ఆర్భాటాలతో జీవిస్తుండగా 25 ఏళ్లు ఎమ్మెల్యేగా కొనసాగిన గుమ్మడి నర్సయ్య అందుకు విరుద్ధంగా వ్యవహరించడాన్ని పలువురు అభినందించారు.

# శ్రీశైలం వచ్చే భక్తులందరికీ విజ్ఞప్తి

**ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా**
**శ్రీశైలం రహదారి రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి
ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్ సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భద్రతా ఏర్పాట్లలో భాగంగా అక్టోబర్ 16న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, అలాగే దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.
ప్రధానమంత్రి పర్యటన అనంతరం సాధారణ వాహన రాకపోకలు పునరుద్ధరించబడతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భక్తులందరినీ సహకారం అందించాలని కోరారు.

# ఈ నెల 18 న తలపెట్టిన బిసి బంద్ కు మద్దతు కోరుతూ సిపిఎం

మే కార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి




పార్టీ అధ్యక్షులు జాన్ వెస్లీ ని, మరియు టి జి ఎస్ పార్టీ అధ్యక్షులు కోదండ రామ్ ని కలిసిన బి సి జే ఏ సీ నాయకులు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, నారాగోని, రాజారాం యాదవ్, తదితరులతో కలిసి పాల్గొన్న జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాసు రవి, జాతీయ సంఘం కార్యదర్శి పల్లపు రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెరుపటి రాజు, రాష్ట్ర నాయకులు సంపంగి శంకర్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జి దండగుల స్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ పిట్ల శివకుమార్, నిజాంపేట్ ప్రెసిడెంట్ బోదాసు సాయికుమార్, పిట్ల ఏళ్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య, మంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి,విస్తరణ పనుల తీరు తెన్నుల గురించి మరియు కలికోట సూరమ్మ చేరవు రిజర్వాయరు పై చర్చించారు..అనంతరం శృంగేరి జగద్గురువుల శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి వారి విజయ యాత్ర సందర్భంగా హైదరాబాద్ లోని నల్లకుంట శంకర్ మఠనికి జగద్గురువుల దర్శనానికి వస్తున్న సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రావాల్సిందిగా శంకర మఠం ధర్మాదికారి శ్రీనివాస మూర్తి,రాముబంటు,రవి,శృంగేరి పీఠం తెలంగాణ బాధ్యులు రాధ కృష్ణ శర్మ తో కలసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది..

# రేపటి(ఈ నెల 15 వ తేదీ) నుంచి గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి
మన జిల్లాలో ఉన్న 95 వేల పశు వులకు ఈ నెల 15 వ తేదీ నుంచి వచ్చే 14వ తేదీ వరకు గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది ప్రభుత్వ పశువులకు రెండు సార్లు ఈ టీకాలు ఉచితంగా వేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని 13 మండలాల్లో 19 టీంలు ఈ టీకాలు పంపిణీ చేస్తాయని వెల్లడించారు.




ఈ కార్యక్రమాన్ని కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ ఎం. హరిత కలిసి ప్రారంభిస్తారని తెలిపారు.

# హామీలు అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ బుద్ధి చెబుదాం

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు**
**- బాకీ కార్డు కాంగ్రెస్ మీద బీఆర్ఎస్ సంధించిన బ్రహ్మాస్త్రం**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్ ప్రతినిధి
అలవిగాని 420 హామీలను ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టి, తీరా గెలిచాక హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో, ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో బాకీ కార్డులు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు,మాజీ ఏఎం సి చైర్మన్లు అక్కరాజు శ్రీనివాస్ శీలం జానాభాయి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు,గూడూరి భరత్, యూత్ అధ్యక్షుడు శీలం స్వామి కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్,మహిళా నాయకురాళ్లు, దబ్బేడ రేణుక, కుర్ర సావిత్రి, స్వర్ణ లత, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు, దబ్బేడ రాజు, కోడె శ్రీనివాస్, దొరగోళ్ల బాలయ్య,పడిగే ఆంజనేయులు, ప్యాక్స్ డైరెక్టర్ గన్నే నర్సింలు, చెక్కపల్లి రాజు, శ్రీనివాస్, పూస బాలయ్య,వంగూరి దిలీప్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయనోజ్ సతీష్, రేపాక బాల్ నర్స్, నర్సింలు అనిల్, నరేష్,పొట్లపల్లి కిషన్ పాల్గొన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్లకు వచ్చే కాంగ్రెస్ నాయకులను ఈ బాకీ కార్డులు చూపించి నిలదీయండి.

# మున్నూరు కాపు కార్యవర్గం సమావేశం

**- జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గొప్ప దేవయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కూరగాయల కొమురయ్యను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది మున్నూరు కాపులకు గత ప్రభుత్వం కేటాయించిన 2ఎకరాలు భూమిని ఎలా వాడుకోవాలి అని చర్చించినారు రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపులను ఎక్కువ మంది గెలిపించుకోనుటకు కొరకు జిల్లా కార్యవర్గం అందరు కలిసి కట్టుగా కృషి చేయాలి అని తీర్మానం చేశారు ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా మార్కెట్ కమిటీ అధ్యక్షులు కచ్చకాయల ఎల్లన్న కొండా దేవన్న పొంచేట్టి శంకర్ కూరగాయల.కొమురయ్య దుమల శ్రీనివాస్ నామాల పోచెట్టి ఇప్పపులా అజయ్ జిల్లా లోని మండలం అధ్యక్షులు నంది కిషన్ తదితరులు జిల్లా కార్యవర్గం వెలుపులతిరుపతి బొప్ప బిక్షపతి సర్పంచ్ కరుణాకర్ బుస రాజు వీర్నాపల్లిఅధ్యక్షులు మల్లేశం కచ్చకాయల బాలరాజు బండారు



బాలిరెడ్డి ఇప్పపులా లక్ష్మణ్ ఐలి శ్రీనివాస్ గోలి తిరుపతి భూమిరెడ్డి చిందం రమేష్ శంకర్ భూమేష్ కల్లూరి. రాజు ఓజ్జల అగ్గి రాములు రాధ అంజయ్య తదుకల దేవరజు బొప్ప నర్సయ్య గోపు రామలింగం దేవేందర్ కాసార్ల వరి బాపు సోయినేని రాజు అల్లం లక్ష్మణ్ తదితరులు పాలుగోన్నారు

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- డిప్యూటీ సీఎం. భట్టి విక్రమార్క మల్లు**
**- కలెక్టర్లు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి**
**- బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**- హాజరైన కలెక్టర్ ఎం. హరిత**




రాజన్న సిరిసిల్ల,-14 అక్టోబర్ మేకార్తి దినపత్రిక
బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఎం. హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు . కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని స్పష్టం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, వసతులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులకు సంబంధించిన అంశాలు ఉంటాయని యాజమాన్యాలకు తెలపాలని అన్నారు.సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పాఠశాల యాజమాన్యులతో చర్చించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు: కలెక్టర్ ఎం. హరిత జిల్లాలో ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 7 ఉండగా, 338 మంది చదువుతున్నారని, అలాగే ఎస్టీ విద్యార్థులకు ఒక స్కూల్ ఉండగా 35 మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి విద్యాధికారి వినోద్ కుమార్, డీఎస్ సీడీఓ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కను నాటిన మద్దూరి శ్రీనివాస్ రెడ్డి

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.
గజ్వేల్ నియోజకవర్గం బయ్యారం మాజీ సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ రావు, అనిల్ మొగిలి తో కలిసి మొక్కను నాటిన గజ్వేల్ మండల్ %దీ=ూం% పంగ మోహన్ బాబు గజ్వేల్ మండల్ యూత్ అధ్యక్షుడు కొలిచెలిమి కుమార్ చెప్యాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు సందర్బంగా మొక్కను నాటడం సంతోషంగా ఉందన్నారు. మానవ మనుగడకు అవసరమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లోగ్రామ యూత్ అధ్యక్షులు పాఠశాల విద్యార్థులు గ్రామస్థుల తిదితరులు పాల్గొన్నారు.



# భారత రాష్ట్ర సమితిలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలీ మస్కతి, టిడిపి సీనియర్ మహిళా నేత షకీలా రెడ్డి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి
నంది నగర్ నివాసంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు



శ్రీ ఆలీ మస్కతి మరియు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకురాలు శ్రీమతి షకీలా రెడ్డి అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే లక్ష్యంతోనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వీరు ఈ సందర్భంగా ప్రకటించారు. వారి చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# చేర్యాల నూతన మండల కమిటీ ఎన్నిక

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 14 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

చేర్యాల మండల హమాలీ సంఘం నూతన మండల కమిటీ చేర్యాల పట్టణ కేంద్రం లోని వైశ్య భవనం లో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాల స్వామి, చేర్యాల మండల కన్వినర్ రేపాక కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మండల అధ్యక్షులుగా1,ఎలుగు రవీందర్ మండల కార్యదర్శి గా 2,దప్పు కిషన్ మండల ఉపాధ్యక్షులు గా 3,శ్రీరాముల మహిపాల్, 4,పిట్టల యాదగిరి, 5,గుజ్జుల క్రిష్ణ రెడ్డి, మండల సహాయ కార్యదర్శులు గా 6,ఆవుల క్రిష్ణ మూర్తి,7,గర్నెపల్లి నర్సింలు,ఎంటే నర్సయ్య,8,బైర లింగం కమిటి సభ్యులు గా9,సింగపాకబాలయ్య,10,బాగోతంలి ంగం, 11,ఎదుల చందు,12,చేర్వా సాయిలు, 13,నూకల శ్రీనివాస్, 14,మెడిచెల్మె పర్ష రాములు, 15,ఒగ్గురాములు,తదితరులను వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,అనంతరం నూతనగా ఎన్నికైన అద్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ,మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్న వివిధ గ్రామాల హమాలీ కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తూ,మండలం లో హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై అలుపెరుగని పోరాటాలు చేస్తూ, ప్రభుత్వం హమాలీలకు ఇచ్చినహామీలను అమలు చేసే వరకు పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు, హమాలీ సంఘం



ను మండలం లో మరింత బలోపేతం చేయడానికి మా వంతు కృషి చేస్తున్నామన్నారు,అలాగే హమాలీ వెల్పేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ 5000 ఇవ్వాలని, గ్రామాల్లో ఐకెపీ సెంటర్ లలో స్థానిక హమాలిలకే అవకాశం ఇవ్వాలని,గ్రామాల్లో వచ్చిన డబుల్ బెడ్రూం ఇళ్లలో హమాలీలకు మొదటి ప్రాదాన్యత ఇవ్వాలని,బస్తా తాడు మామూళ్లు పెంచాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై రాబోయే రోజుల్లో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

# బాక్సింగ్ లో జాతీయ స్థాయికి ఎంపికైన ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సర్లు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 14

కొత్తగూడెం ( ): హన్మకొండలోని జె.ఎన్.ఎస్. బాక్సింగ్ స్టేడియంలో అక్టోబర్ 11 నుండి 12, 2025 వరకు జరిగిన 69వ ఎస్.జి.ఎఫ్.ఐ. ఎస్ జి ఎఫ్ ) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ అంతర్-జిల్లా ఛాంపియన్‌షిప్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన బాక్సర్లు విశేష ప్రతిభ కనబరిచి విజయపతాకం ఎగురవేశారు.కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ ఎన్ ఐ లో శిక్షణ పొందిన మట్టపర్తి రమేష్ కుమార్తె మట్టపర్తి మానస తర్ఫీధునిలో పాల్గొన్న బాక్సర్లు ఈ పోటీల్లో మొత్తం 2 స్వర్ణ, 2 రజత, 1 కాంస్య పతకాలు సాధించి జిల్లా కీర్తి పెంచారు.స్వర్ణ పతకాలు గోల్డ్ మెడల్స్ బి. జహ్నవి (57-60 కిలోల విభాగం) పి. క్రైతి భువనశ్రీ (60-63 కిలోల విభాగం)రజత పతకాలు (సిల్వర్ మెడల్స్ ):బి. రూప (52-54 కిలోల విభాగం)కె. సానియా (63-66 కిలోల విభాగం)కాంస్య పతకం (బ్రోంజ్ మెడల్ ):టీ. హసిని (46-48 కిలోల విభాగం) ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాబోయే జాతీయ స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ. బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారు. జాతీయ పోటీలు అరుణాచల్ ప్రదేశ్‌లో అక్టోబర్ 28 నుండి నవంబర్ 3, 2025 వరకు నిర్వహించబడనున్నాయి. ఈ

సందర్భంగా కోచ్ మట్టపర్తి మానస శ్రీను మాట్లాడుతూతమ శిక్షణలో ఉన్న ఆటగాళ్లు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం. జాతీయ స్థాయిలో కూడా వారు




రాష్ట్రానికి ప్రతిష్ఠ తీసుకురావాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన క్రీడా కార్యాలయ అధికారి పరంధామారెడ్డి , జిల్లా ఎస్.జి.ఎఫ్.ఐ. సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్ గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. అలాగే క్రీడాకారులకు శిక్షణ అందించిన మానస శ్రీను ని కూడా వారు ప్రశంసించారు.

# వారానికి మూడు సదరం క్యాంపులు : పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.

**- ప్రతి క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు.**

**- సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానం లో నిర్వహించాలి**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 14

సదరం క్యాంపులు వారానికి మూడు రోజులు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి వారానికి మూడు సార్లు సదరం క్యాంపు ఏర్పాటు



చేసి ప్రతిరోజు 100 మందికి సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ లో నమోదుచేసి ధ్రువపత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు . సదరం క్యాంప్ కు వచ్చే వికలాంగులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వికలాంగుల సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్వహించాలని తెలిపారు.సదరం క్యాంపులో పాల్గొనడానికి ఇప్పటివరకు 1249 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు.ఈ నెలలో 14,16,18 21, 23, 25,28,30 తేదీల్లో సదరం క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంకా క్యాంపులు ఏర్పాటుచేసి పెండెన్సు ని పూర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు . ఇంకా పెండింగ్‌లో ఉన్న అభ్యర్థులందరికీ సదరం సేవలు అందించేలా క్యాంపులు ఏర్పాటు చేసి, పూర్తిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి ,డి డెబ్ల్యూ ఓ లలితా కుమారి . డి ఏం హెచ్ ఓ నాగనిర్మల , జి జి హెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# భారతీయ యువ సేవ సంఘ్ ఆధ్వర్యంలో నాలుగు జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహణ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 14

మద్దిశెట్టి సామెలు నివాసంలో భారతీయ యువ సేవ సంఘ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం భక్తి పూర్వకంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రధానంగా హిందూ దేవాలయాల అభివృద్ధి, అర్చకుల సంక్షేమం, మరియు ప్రతి హిందువు గౌరవం కోసం సమగ్రమైన చర్చ జరిగింది. ప్రభుత్వ నిధులతో దేవాలయాల నిర్మాణం, పాడైపోయిన ఆలయాల పునరుద్ధరణ, మరియు సమ్మక్క సారక్క వంటి దేవాలయాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించే దిశగా కృషి చేయాలని తీర్మానించారు. దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, "ప్రతి హిందువు మతరక్షణ కోసం, సంస్కృతి రక్షణ కోసం ఒకే బాటలో నడవాలి," అని మద్దిశెట్టి సామెలు పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, "హిందూ సమాజం మేలుకో ం దేశం మారే సమయం ఇది!" అని భావోద్వేగంగా పిలిచారు. నేను నా జీవితాన్ని హిందూ సమాజానికే అంకితం చేశాను. దేవాలయాల గడియార మోగింపు నా హృదయధ్వని. అర్చకుడి ఆశీర్వాదమే నా శ్వాస. హిందూ ధర్మం నిలవాలి ం అందుకే నేను బ్రతుకుతున్నాను."

### మహిళా మోర్చా కమిటీ నియామకాలు:

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఈసం నాగలక్ష్మి శివశక్తుల పూజారులు జిల్లా మహిళా అధ్యక్షురాలు

ఖమ్మం జిల్లా: బెజ్జంకి రమణ జిల్లా మహిళా అధ్యక్షురాలు వరంగల్ జిల్లా: ధనసరి సారక్క జిల్లా మహిళా అధ్యక్షురాలు మహబూబాబాద్ జిల్లా: పూణేం సమ్మక్క జిల్లా మహిళా



అధ్యక్షురాలు

ఈ నాయకులు హిందూ సంప్రదాయాలను కాపాడుతూ, హిందుత్వం జెండాను ఎగురవేస్తూ, దేశాన్ని హిందూ రాజ్యంగా మారుస్తామని ప్రతిజ్ఞ చేశారు. జాతీయ నాయకుల

### ప్రత్యేక కృతజ్ఞతలు:

రోషన్ గుప్తాజీ జాతీయ అధ్యక్షులు, భారతీయ యువ సేవ సంఘ్

భరణి బాలకృష్ణన్ స్థాపకుడు (ఫౌండర్)

డా. సౌరవ్ దాస్ జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్

జాతీయ కమిటీ సభ్యులు హిందూ ధర్మ పరిరక్షణకు అంకితమైన మహనీయులు మద్దిశెట్టి సామెలు వీరందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ముగించారు

"మీ ఆశీర్వాదమే మా బలం. దేవుడి పేరు మీద, ధర్మం కోసం,ఒక్క చుక్క రక్తం మిగిలినా హిందుత్వం కోసం ధారపోస్తాను." మద్దిశెట్టి సామెలు జాతీయ అధ్యక్షులు (యువ మోర్చా) భారతీయ యువ సేవ సంఘ్

# ఆల్‌టైమ్ హైకి బంగారం ధర. రూ.1.30 లక్షలు దాటిన తులం బంగారం

**- ఒక్కరోజులో రూ.2,720 పెరిగిన గోల్డ్ రేటు..**



మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150, హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,86,200

# ఆదిలాబాద్ లో 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులు.. పోక్సో కేసు నమోదు




మేకార్తి దినపత్రిక అక్టోబర్ ఆదిలాబాద్

ఆదిలాబాద్ పట్టణంలో మంత్రాల పేరుతో 17 ఏళ్ల బాలికను లైంగికంగా వేధించిన షేక్ కలీం అనే వ్యక్తిపై పోక్సో, బ్లాక్ మ్యాజిక్ రిమైడీస్ యాక్ట్, మోసం తదితర కేసులను నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ తెలిపారు. బాలిక ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు షేక్ కలీంను సంప్రదించగా, అతను బాలికకు దుష్టశక్తి సోకిందని నమ్మించి, నిర్మల్ మం. సోన్ వద్ద గోదావరి వద్ద పూజలు చేసి తీసుకొచ్చాడు. అనంతరం ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను గదిలోకి తీసుకెళ్లి లైంగికంగా వేధించాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేశారు.

# భారత్ 5G నెట్వర్క్ లో అమెరికాని దాటి 2వ స్థానంలోకి వచ్చింది...

**- బిజెపి మార్క్**




మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

బిజెపి ప్రభుత్వం దేశంలో ఉంటే భారత్ అభివృద్ధిలో దూసుకుపోవడం తప్ప ఇంకొదారి లేధు. ఎన్ని ఎన్నికలు వచ్చిన దేశంలో నిబద్ధత కలిగిన అవినీతికి అక్రమాలకి చోటు లేకుండా దేశాన్ని కంటికి రెప్పల కాపాడుతూ అభివృద్ధిలో దుసుకుపోతున్న బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఉండాలి. 2047 కంటే ముందే భారత్ ప్రపంచంలో No.1 గా మారేలా ఉంది... దేశాన్ని కాపాడే బిజెపి మోడీజీ ఉండగా ప్రజలకు ఎందుకు దిగులు దండగా. నమో మోదీ జీ మేరా భారత్ మహాన్

# ఎక్కడున్నావమ్మా తెల్ల బంగారం మా....?

- పత్తి రైతుల కష్టాన్ని ఉద్దేశించిన అధిక వర్షాలు...
- తెల్ల బంగారంపై పెట్టుకున్న ఆశలు అడి ఆ శలయ్యాయి
- తీవ్ర నిరాశకు గురవుతున్న పత్తి రైతులు
- కనీసం పెట్టుబడి రాని వైనం
- ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పుల్కల్ ఉమ్మడి మండలంలో పెద్ద ఎత్తున పత్తి పంటలు దెబ్బతిన్నాయి వ్యయ ప్రయాసలకు ఓర్చి వేలకు వేలు పెట్టుబడులు పెట్టిన రైతు లకు పంటలు చేతికి వచ్చే దశలో ప్రకృతి వికృత రూపం దాల్చి కాయ కష్టం మొత్తాన్ని ఉ ద్దేసింది దీంతో ఉమ్మడి మండలంలో సుమారు 50 కోట్ల కు పైగా నష్టం వాటిల్లింది ఉమ్మడి మండలంలో ప్రధాన పంటలైన వారి పత్తి ఈ రెండు పంటలే ప్రధాన పంటలు కావడంతో రైతన్నలు పంట సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి భూములను కౌలుకు తీసుకొని అందులో పంటలను సాగు చేసినప్పటికీ పంటలు చేతికి వచ్చే సమయంలో ఒక్కసారిగా వరుణుడు తమ ప్రతాపం చూపడంతో చేతికి వచ్చిన పంటలు పూర్తిగా నీటిలో మునిగి పోవడంతో రైతన్నలు కన్నీరు మున్నీరు అవుతున్నారు అటు పంట సాగు కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక రైతులకు కంటినిండా నిద్రలేక రైతులు తీవ్ర అస్తవ్యస్తాల కు గురవుతున్నారు పత్తి చేలల్లో భారీగా వర్షపు నీరు నిలవడంతో పత్తి పంట రంగు మారిపోయింది అంతేకాకుండా పత్తి చెట్టుకు కాసిన కాయల్లో నుంచి సగం కాయలు పూర్తిగా కుళ్ళి పోయాయి ఉన్న అరకొర కాయలు కూడా తెలుపు రంగులో ఉండే పత్తి నలుపు రంగులోకి మారిపోయింది రంగు మారిన పత్తిని కొనేందుకు వ్యాపారస్తులు ముందుకు రావడం లేదు దీంతో రైతన్నలు ఏమి చేయాలో అర్థం కాక పోవడం ఒక ఎత్తు అయితే పంట సాగు కోసం తెచ్చిన అప్పులు రెట్టింపు కావడంతో ఆ అప్పులను ఎలా తీర్చాలో రైతులకు ప్రశ్నార్థకంగా మారింది కావున ప్రభుత.....త్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ద్వారా వారికి ఆర్థిక









సాయం అందించి ఆదుకునే అవసరం ఎంతైనా ఉంది లేనియెడల తమకు మరణమే శరణ్యమని పలు గ్రామాల రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు మరోవైపు కాస్తో కూస్తో కొద్దిపాటి వరి పొలం ఉండడంతో ఆ వరి పంట కూడా రేపో మాపో చేతికి వస్తుందనుకున్న సమయంలో అధిక వర్షాల వల్ల అట్టి వరి పంట గింజలు నేలరాలిపోయాయి మరికొంతమంది వరి పొలాలు పూర్తిగా నీడ మునిగిపోయి అట్టి నీటిలోనే వరి పంట కుళ్ళిపోయింది దీంతో ఆయా గ్రామాల రైతులు తమ కళ్ళముందే తమ పంటలు ఇలా చెడిపోవడంతో ఏమి చేయాలో అర్థం కాక తమ బాధలను ఎవరికీ చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో రైతన్నలు పడ్డారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నష్టపోయిన పంటలను గుర్తించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు లేనియెడల పురుగుల మందులే పాయాసం అనుకోని ఆత్మహత్యలకు పాల్పడడం ఖాయమని పలు గ్రామాల రైతులు అంటున్నారు ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు అన్ని గ్రామాల్లో తిరిగి నష్టపోయిన పంటలను గుర్తించి అట్టి రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చూడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ కు సన్మానం

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

పాల్వంచ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం అంబేత్కర్ సెంటర్ వజ్ర హోటల్ నందు నూతనంగా టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితులైన గద్దల రమేష్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోమవారంఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమములో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏడవల్లి కృష్ణ, పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ గద్దల రమేష్



నిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేశాడు, పార్టీ కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసేవారు,గతంలో పాల్వంచ మండల అధ్యక్షులుగా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యక్రమములో చురుకుగా పాల్గొనేవారు సభ్యత్వ నమోదు కార్యక్రమములో పాల్వంచ మండలంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసిన ఘనత రమేష్ కి దక్కింది,అదే విధంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర లో కూడా పాల్వంచ నుండి ప్రజలను అత్యధికంగా పాల్గొన్నారు అనేక కార్యక్రమాలలో రమేష్ తన యొక్క సత్త చాటుకుంటూ కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ముందుకెళ్లారు రమేష్ రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు అదిరొష్టించాలని కోరారు ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అశోక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు,కొమ్రరాజు విజయ్, ఓబిసి మండల అధ్యక్షులు సోమయ్య, రాము నాయక్, ఐ ఎన్ టి యు సి బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ సోమిశెట్టి భార్గవ్, కొత్తపల్లి సోమయ్య, గొడ్ల మోహన్రావు, దండోరా శ్రీను, కటుకూరి శేఖర్, జయరాజు, రవికుమార్, యాకన్న, సందీప్, సదా,ప్రవీణ్, ఇమాన్యుల్, లాల్ సింగ్, స్వాతి రెడ్డి, దమ్మపేట, అశ్వరావుపేట, అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి, కొత్తగూడెం పాల్వంచ, సుజాతనగరం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# "ఆరోగ్య మహిళ" పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో "ఆరోగ్య మహిళ" కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాలన్నారు.ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు.





రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజేయాలనీ అన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా అందజేస్తారనే విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హేమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు. హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు.అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో, ఎక్సరే, మమ్మోగ్రఫి పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పుల్కల్ మండలం లో రోడ్ల పరిస్థితి అద్వానం.

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

పుల్కల్ మండలంలోని వివిధ గ్రామాలలో మరి మెయిన్ రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది గత సంవత్సరం నుండి మండల ఆఫీసుకు కూతవేటి దూరంలో పుల్కల్ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు సిసి రోడ్డుగా చేసి కొద్ది దూరం విడిచిపెట్టడం వలన మొత్తం బురద బురదగా చిత్తడి చిత్తడిగా తయారయింది పట్టించుకునే అధికారులు ఇప్పటివరకు లేరు గొంగులూరు గంగోజిపేట మధ్యలో చెరువు కట్ట మెయిన్ రోడ్డు గుంతలు గుంతలుగా తయారు అయింది అలాగే ముద్దాయి పేట్ నుండి పోచారం వెళ్లే మెయిన్ రోడ్ బి ఆర్ ఎస్ మండల ప్రెసిడెంట్ ఇంటి ముందడ నుండి గుంతల మయమే కాక బురద బురద అవడం వలన అటువైపు వెళ్లే ప్రయాణికులు బైకులు ఎంతోమంది -అబురుధ లో పడిపోవడం జరిగింది అయినా మండలంలోని రోడ్డు భవనాల అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడం అధికార పార్టీ నాయకులు ఇప్పటివరకు ప్రపోజల్

# లింగన్నపేట గ్రామంలో పంట పొలాలకు నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు... హర్షం వ్యక్తం చేసిన రైతులు..

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కొరకై14 మంది రైతులతో మంజూరు చేయించి కొత్తగా నూతన ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది దాదాపు సుమారు 6 86 555 రూపాలు విలువగల ఒక్కొక్కరికి 70000 సబ్సిడీ స్కీమ్ తో మొత్తం రూపాయలు 9,80,000 పూర్తి సబ్సిడీతో రైతులకు నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది ,దీనికిగాను సెస్ డైరెక్టర్ నారాయణ రావు , ఏఈ ఆనంద్ కుమార్ చొరవ ఈ నూతన ట్రాన్స్ఫర్ ను ఏర్పాటు చేసినందుకు రైతులు నారాయణరావు కిఏఈ ఆనంద్ కుమార్ వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు రైతులకు సెస్ డైరెక్టర్ నారాయణరావు అందుబాటులో ఉండి ఏ పనైనా పూర్తి బాధ్యతగా నేను తీసుకొని రైతులకు నాణ్యతమైన కరెంటు నివ్వడం నా బాధ్యతగా , అని ఏ.ఈ ఆనంద్ కుమార్ సెస్ డైరెక్టర్ నారాయణరావు తెలిపారు

# నియోజకవర్గానికి రూ.10.62కోట్ల ఈజీఎస్ నిధులు

- కూనంనేని కృషితో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- త్వరలో పనులు ప్రారంభించి రహదారుల సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే కూనంనేని

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



కొత్తగూడెం :: వివిధపాతకాల్లో మంజూరైన నిధులతో నిర్మించిన గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరికొన్ని రహదారులు నిర్మాణ దశల్లో వున్నాయి. ఇటీవల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో నియోజకవర్గానికి మరో రూ. 10.62కోట్లు మంజూరయ్యాయి. నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ రాధారుల నిర్మాణంపై ప్రేత్యేక ద్రుష్టి సారించడం జరిగిందని, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి వసతి వంటి సమస్యలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి దశలవారీగా పరిస్కరిస్తున్నామన్నారు. గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో యనబైశాతంమేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, తాజాగా విడుదలైన రూ. 10.62కోట్లతో మిగిలిన పనులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేష్టమన్నారు. త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కూనంనేని తెలిపారు.

# ఏఐసిసి పరిశీలకుడికి రాజేందర్ రావు ఘన సన్మానం

- డిసీసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ కు హాజరు..

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

కరీంనగర్ డిసిసి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం కోసం కరీంనగర్ విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకుడు శ్రీనివాస్ మానే (హంగల్ ఎమ్మెల్యే కర్ణాటక) ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పిసిసి



ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణను మర్యాదపూర్వకంగా పూర్వకంగా కలిశారు. వారిద్దరితో పలు అంశాలపై చర్చించారు. అనంతరం డిసిసి కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో వెలిచాల రాజేందర్ రావు ఏఐసీసీ పరిశీలకులు, కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు.

# బస్సులు నడవొద్దు.. షాపులు తెరవొద్దు.. బంద్‌కు సహకరించాలని బీసీ జేఏసీ పిలుపు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చింది.

బస్సులు నడవొద్దు.. విద్యాసంస్థలు తెరవొద్దు.. వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరింది. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బంద్?కు సంబంధించిన వాల్ పోస్టర్?ను జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య , వైస్ చైర్మన్ వీజీఆర్ నారగొని, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ , కో చైర్మెన్ రాజారామ్ యాదవ్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ బంద్ తో బీసీల సెగ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా బీసీలు కదిలిరావలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ యాజమాన్యంతో పాటు, విద్యాసంస్థలు , వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని కోరారు.బంద్ కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీ నాయకులను కలుస్తామన్నారు. మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. జేఏసీ నాయకులు గుజ్జ కృష్ణ , గుజ్జ సత్యం, కుందారపు గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ , నీల వెంకటేశ్, శ్యామ్ కుర్మ , విజయ్, లింగం గౌడ్, జిల్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు....

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com